A

# అడల్ట్స ఓన్లీ కథ!

## రసమయం

ఎ.కె.వి. రత్నమాల

''నీలిమా! ఒసేవ్ నీలిమా..'' పిలుస్తూ సుడిగాలిలా లోపలికి దూసుకొచ్చిన బామ్మని చూసి ఆశ్చర్యపోయింది నీలిమ.

కొత్తగా కాపురానికి వెళ్ళడం కోసం కావలసినవన్నీ సూట్‌కేస్‌లో సర్దుకుంటున్న ఆమె, ఎక్కడివక్కడే వదిలేసి దిగ్గున లేచింది.

''ఏం బామ్మా! ఏమైంది?'' ఆందోళనగా అడిగింది.

''నీకో ముఖ్యమైన విషయం చెప్పడం మర్చిపోయానేవ్! ఓసారిలా వస్తావా?'' ఆతృతగా పిల్చింది ముసలావిడ.

కాదనలేదు నీలిమ. అసలా మాటకొస్తే ఆమెకి తల్లిదండ్రులకంటే బామ్మే ఎక్కువ. అమ్మానాన్నల్తో చెప్పుకోలేని విషయాలు కూడా నీలిమ బామ్మతో చెప్పుకుంటుంది. సమస్యలుగా తోచినవాటికి పరిష్కారాలు అడుగుతుంది. ఆవిడ చెప్పింది తు.చ. తప్పకుండా పాటిస్తుంది. ఆవిడ మాట వేదవాక్కు.

అదంతా బామ్మ మీదున్న గుడ్డి ప్రేమ కాదు. ఆడ చాణక్యుడిలాంటి ఆవిడ తెలివితేటల మీదున్న విశ్వాసం. అందుకే, ఆవిడ 'రా!' అనగానే మారు మాట్లాడకుండా వెంబడించింది నీలిమ. తాము ఎప్పుడూ సమావేశమయ్యే ఏకాంత సురక్షిత ప్రదేశం, తులసికోట దగ్గరకి చేరుకున్నారా ఇద్దరూ!

''ఇప్పుడు చెప్పు! ఏం మర్చిపోయావ్?'' తులసికోట చుట్టూ ఉన్న చప్టా మీద చతికిలబడుతూ సూటిగా అడిగింది నీలిమ.

''అదే! మీ ఆయన్తో నువ్వు ఎలా వ్యవహరించాలో అది చెప్పడం మర్చిపోయానేమ్మా!'' మనవరాలి పక్కనే కూర్చుంటూ చెప్పింది.

''అవన్నీ శోభనం రోజే చెప్పేశావు కదా! ఇంకా ఏం ఉన్నాయ్?'' ఆశ్చర్యంగా అడిగింది.

''పిచ్చిదానా! ఆ రోజు నేను చెప్పినవి 'ఆ గదిలో' ఎలా వ్యవహరించాలన్న సూత్రాలు. నేను నీకు చెప్పదల్చుకున్న వాటిలో అవి కొన్ని మాత్రమే. అవికాక చెప్పాల్సినవి ఇంకా చాలా ఉన్నాయి'' చేతులు తిప్పుతూ అందావిడ.

''సరే! అవేవిటో తొందరగా చెప్పెయ్ మరి'' ఆతృతగా అడిగింది నీలిమ.

తన మాటల పట్ల మనవరాలు ప్రదర్శిస్తున్న ఆసక్తిని చూసేసరికి ముసలావిడకి తెగ ఉత్సాహం వచ్చేసింది. అంతే! గొంతు సవరించుకుని చెప్పడం ప్రారం



భించింది. ''కొత్తగా పెళ్ళయినవాళ్ళకి పట్టపగలు, మిట్ట మధ్యాహ్నం, అర్థరాత్రి ఇలాంటి తేడాలుండవు. ఏ క్షణం అనుకూలం అనిపిస్తే ఆ క్షణమే వాళ్ళు రంగంలోకి దిగిపోయి రాసలీలలు మొదలెట్టేస్తారు. కొత్త జంటల్లో ఉండే లక్షణమే ఇది. ఎప్పుడు ఏకాంతం దొరుకుతుందాని ఎదురు చూడ్డం'' చెబుతుంటే, బామ్మ మాటలు వింటున్న నీలిమకి హఠాత్తుగా బుగ్గలు ఎర్రబడ్డాయి.

## దాగుడుమూతలు

**త**మ గురించి పత్రికలు రాసేవన్నీ రూమర్లే అంటుంటారు సినీతారలు. కత్రినా కైఫ్, సల్మాన్‌లు చాలా క్లోజ్‌గా తిరుగుతున్నారంటూ వస్తున్న వార్తల్ని కొట్టిపారేసిన జనానికి ఈమధ్య ఆ వార్తల్లో ఎంత నిజం ఉందో అనుభవానికొచ్చింది. 'జో బోలో సోనిహాల్' చిత్రం ప్రారంభోత్సవం సందర్భంగా సల్మాన్‌ఖాన్ ఫ్యామిలీ సభ్యులతో పాటూ ప్రముఖంగా కన్పించిన కత్రినాని చూసి పాత్రికేయులతో పాటు సినీ జనం కూడా అవాక్కయ్యారు. సల్మాన్‌తో తిరగడానికి ఇతర తారలు భయపడుతుంటే కైఫ్ ఏమాత్రం వెనుకంజ వేయడంలేదు. పైగా 'బాజీరావ్ మస్తానీ' చిత్రంలో సల్మాన్ సరసన హీరోయిన్‌గా నటిస్తూ అందర్నీ ఆశ్చర్యపరుస్తోందీ భామ. పైగా నాకసలు సల్మాన్ తెలీదు అని బుకాయిస్తోంది.

అవునుమరి! శోభనం అయిన మర్నాటి నుంచీ భర్త సాంగత్యం కోసం తనూ, తన సామీప్యం కోసం అతనూ ఆత్రపడని క్షణం లేదు. ఏకాంతం కోసం పరితపించని నిమిషం లేదు. బంధుమిత్రులు తిరుగాడుతున్న ఇంట్లో సరైన ఏకాంతం దొరక్క, దొరికినా దాన్ని వినియోగించుకునే ధైర్యం లేక, ఎవరైనా చూస్తే.. ఏమైనా అనుకుంటారేమోనన్న భయంతో, సంశయంతో, సతమతమవని సందర్భమూ లేదు. అవన్నీ తల్చుకుంటూంటే ఒళ్ళు ఝల్లుమంది నీలిమకి.

కానీ మనవరాలిలో వస్తున్న మార్పుల్ని గమనించని బామ్మ మాత్రం తన మానాన తాను చెప్పుకుపోతోంది. ''అవునేమ్మా! కొత్త బిచ్చగాడు పొద్దెరగడన్నట్టు, కొత్త పెళ్ళికొడుక్కి కూడా వేళాపాళా ఉండదు. పెళ్ళాన్ని చూస్తే చాలు. ఎప్పుడు ఎగబడి కోరిక తీర్చుకుందామా అన్న ఆత్రుతతో ఉంటాడు. ఇరవై నాలుగ్గంటలూ అదే 'యావ'లో ఉండడం మగాడికి సహజమే అయినా ఆరోగ్యరీత్యా ఆడదానికి మంచిది కాదు. అంతెందుకూ? దీక్షితులుగారమ్మాయికి కడుపు నిలవకపోవడానికి కారణం ఏమిటనుకున్నావ్?'' చేతులు తిప్పుతూ అడిగింది.

''ఏమో తెలీదు'' చెప్పింది నీలిమ.

''ఇదుగో.. ఈ పట్టపగలు యావే! వాళ్ళాయనకి ఈ విషయంలో వేళా పాళా ఉండదట. మరీ 'అతి'కి పోతాట్ట. కనుకనే నెలతప్పడం, అబార్షనవడం, ఆ పిల్లకి మామూలయిపోయింది. అదలా ఉంచు. మన పక్కింటి నారాయణం గారమ్మాయి కూతురికి ఒంట్లో బాగుండకపోవడానికి కారణం ఏమిటనుకున్నావ్?'' మళ్ళీ గుడ్లుమిటకరిస్తూ ఆరా తీసింది.

''అదీ తెలీదు'' అన్నట్టు నీలిమ తల అడ్డంగా తిప్పింది.



''ఇదే పట్టపగలు శృంగారం. పాపం ఆ పిల్లకి అత్తారింట్లో అంతా కలిసే ఉంటార్ట! అంచేత పొద్దంతా చాకిరీ చేసి మధ్యాహ్నం కాస్తనడుం వాలుద్దామని అలా గదిలోకెడుతుందో లేదో మొగుడు సతాయింపు మొదలవుతుందిట. విశ్రాంతి తీసుకోవాల్సిన ఆ కాస్సేపూ అతని సేవలోనే అయిపోతుందిట. ఇలా పగటికి పగలూ, రాత్రికి రాత్రీ, రెస్టు దొరక్కపోయేసరికి-చావు పీనుగులా తయారయింది. ఆ పిల్ల పరిస్థితి చూసి కంగారుపడి వీళ్ళు పుట్టింటికి తీసుకొచ్చేశారు. వాతావరణం మారడంతో పాపం! ఇప్పుడిప్పుడే కాస్త కోలుకుంటోంది'' చెప్తున్నదల్లా ఒక్క క్షణం ఊపిరి పీల్చుకోవడం కోసమన్నట్టు ఆగిందావిడ.

ఆ ఒక్క క్షణాన్నీ నీలిమ వృధా పోనీయ లేదు. ''కానీ బామ్మా, ఈ సంగతులన్నీ గుట్టుగా ఉండాల్సినవి కదా! మరి నీకెలా తెలిశాయి!'' ఆరాతీసింది.

''అతిరహస్యం బట్టబయలని.. ఇలాంటివే ముందు బయటకొస్తాయి. సరే అవన్నీ మనకెందుగ్గానీ, ఇంతకీ చెప్పొచ్చే విషయమేమిటంటే.. పట్టపగలు శృంగారం దరిద్రానికి హేతువు. మిట్టమధ్యాహ్నపు రాసకేళి దురదృష్ట కారణం. ఇలాంటి పనులేవయినా చేయదల్చుకుంటే రాత్రి మూడు సందులూ ముళ్ళుపడ్డాక చేయాలి. అతను తొందరపడ్డా డని, నువ్వూ తొందరపడక కాస్త నిగ్రహంతో వ్యవహరించాలి. లేకపోతే లేనిపోని సంకటాలన్నీ నెత్తికి చుట్టుకుంటాయి'' కళ్ళు పెద్దవి చేసి గొంతు తగ్గించి ఆవిడలా చెబుతుంటే వింటున్న నీలిమకి చెమటలు పట్టేశాయి. బామ్మ అన్ని రకాలుగా దాని దుష్ప్రభావం గురించి చెబుతుంటే, ఇంకా కాదనడం ఎంత మూర్ఖత్వమో ఆమెకి అర్థమైంది.

''సరే బామ్మా! అలాగే చేస్తాను'' అంది చివరికి.

ఆమె చెప్పింది విని తృప్తిగా నిట్టూర్చింది ముసలావిడ. ఆవిడకి తెలుసు మనవరాలు మాటంటే మాటే. దాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ జవదాటదని.

కానీ పట్టపగలు ఆత్రపడే భర్త నితిన్‌ని ఆపడం బామ్మకి మాటిచ్చినంత సులభం కాదని కాపురానికి వెళ్ళిన మొదటిరోజే తెలిసొచ్చింది నీలిమకి. అయితే ఆమెని దింపడానికి వచ్చిన తల్లీదండ్రీ అడ్డుగా ఉండడంతో అతను అంతగా విజృంభించలేకపోయాడు.

నాలుగు రోజులు గడిచాయి. కూతురికి అంతా అలవాటయిందనిపించుకుని ఆమె తల్లీ తండ్రీ ఊరికి వెళ్ళిపోయారు. అదుగో.. ఆ క్షణంనుంచీ తన ప్రతిభని భార్య దగ్గర ప్రద

ర్శించడం ప్రారంభించాడు నితిన్.

వాళ్ళటువెళ్ళారో లేదో..ఇలా అటాచ్డ్ బాత్రూంలోకి దూరి తలుపేసుకున్నాడు. వేసుకున్న అర క్షణానికే ''నీలిమా'' అంటూ గావుకేక పెట్టాడు.

భర్త పిలుపుతో అదిరిపడింది నీలిమ. చేస్తున్న పని ఎక్కడిదక్కడే వదిలేసి రెండంగల్లో బాత్రూం డోర్ దగ్గరకి చేరుకుంది. ''ఏమిటీ పిల్చారూ?'' అడిగింది.

''టవల్ మర్చిపోయాను. తెచ్చివ్వవూ ప్లీజ్'' డోర్ కొద్దిగా తెరిచి, తల మాత్రం బయట పెట్టి చెప్పాడతను.

''ఒక్క నిమిషం..'' చెప్పి బెడ్‌రూంలోకి పరుగెత్తింది. మరుక్షణం గోడక్కొట్టిన బంతిలా టవల్‌తో సహా తిరిగొచ్చి బాత్రూం ముందు ప్రత్యక్షమైంది. ''టవల్ తెచ్చాను'' డోర్ మీద మునివేళ్ళతో తడుతూ చెప్పింది.

ఆమె మాటలింకా పూర్తికాలేదు. ఇంతలో బాత్రూం తలుపు పూర్తిగా తీసి, అక్కడ నిలబడిన నీలిమని పూర్తిగా లోపలికి లాక్కుని చటుక్కున తలుపేసేశాడు నితిన్. ఓ వైపు భర్త శరీరం మీంచి స్నానపుసబ్బు పరిమళం, మరోవైపు అతని జుట్టులోంచి షాంపూసుగంధం రెండూ కలిసి ఘాటుగా నాసికాపుటాల్ని తాకేసరికి ఉక్కిరిబిక్కిరైపోయింది. అసలేం జరుగుతున్నదీ అర్థమయ్యేసరికే, అతని బిగికౌగిట్లో నలిగిపోతూ షవర్ కింద తడిసి ముద్దయిపోయింది.

''ఛీ! ఏవిటిది! వదలండి'' అతని బాహువుల్లోంచి బయటపడడానికి విశ్వప్రయత్నం చేస్తూ అంది కోపంగా!

''దీన్నే సరసమంటారు'' ముందుకి వంగి ఆమె పెదవుల్ని అందుకోవడానికి ప్రయత్నిస్తూ అన్నాడతను.

''అది తెలుస్తోంది. కానీ ఇప్పుడేమిటి పట్టపగలు'' విసుక్కుంది.

''కొత్తగా పెళ్ళయిన వాళ్ళకి పట్టపగలు మిట్ట మధ్యాహ్నం ఇలాంటి తేడాలుండవు. ఎప్పుడు అవకాశం దొరికితే అప్పుడు అందుకోవడం, అనుభవించెయ్యడం..''

ఆమె మెడవంపులో ముఖాన్ని రుద్దుతూ గోముగా అన్నాడు.

వీపుమీద ఎవరో ఛెళ్ళున చరిచినట్టుగా అదిరిపడింది నీలిమ. అదే క్షణంలో- ఆమెకి బామ్మ మాటలు గుర్తొచ్చాయి. అవి అలా గుర్తు రావడమే ఆలస్యం నిజంగానే టన్ను బరువున్న సంకటమేదో నెత్తికెక్కి కూర్చున్నట్టుగా, నిలువెల్లా భయంతో వణికిపోయింది నీలిమ. అంతే! బలమంతా ఉపయోగించి అతన్ని వెనక్కి నెట్టేంది. బాత్రూం తలుపు తీసుకుని బయటకి పరుగెత్తింది.

భార్య ప్రవర్తనకి క్షణకాలం విస్తుబోయాడు నితిన్. అంతలోనే..అదంతా సిగ్గేమోనన్న అనుమానం వచ్చింది. క్షణం తర్వాత అదే నిజమయ్యుంటుందన్న నిర్ధారణకి వచ్చేశాడు. అప్రయత్నంగానే ఓ చిన్న చిర్నవ్వు అతని పెదాల మీద మెరిసి మాయమైపోయింది.

''ఇలా చేస్తే ఎలాగోయ్?'' అరగంట తర్వాత తనకి కాఫీ అందివ్వడానికొచ్చిన భార్యని పట్టుకుని నిలదీశాడు నితిన్.

''నే..నేనేం చేశానూ?'' అయోమయంగా అడిగింది.

''అదే..ఏం చెయ్యలేదనే నా బాధ. ఇందాక బాత్రూంలో..'' చెప్పబోయాడు.

''ఛీ..సిగ్గులేదు..'' ఎర్రబడ్డ మొహాన్ని పక్కకి తిప్పుకుంటూ కోపంగా అంది.

''ప్చ్! అవును. నాకు సిగ్గులేదు. నీకేమో ఎక్కువైపోయింది. అందుకే పగటిపూట నిన్ను బర్త్‌డే బేబీ సూట్‌లో చూడాలన్న నా కోరిక నెరవేకుండా పోతోంది'' నిట్టూరుస్తూ అన్నాడు.

ఒళ్ళు ఝల్లుమంది నీలిమకి. తనింకా అక్కడే నిలబడితే అతను ఇలా 'పచ్చి' మాటలే కాదు 'పిచ్చి' చేతల్లోకి కూడా దిగిపోతాడన్న భయం కలిగింది. అందుకే ''వంటింట్లో పనుంది వస్తా'' అంటూ అక్కణ్ణుంచీ పారిపోయి వచ్చేసింది.

వంటింట్లోకి వచ్చిపడ్డా ఆమెకింకా గుండెదడ తగ్గలేదు. కాస్త స్థిమిత పడ్డ తర్వాత..పగటిపూట కూడా కక్కుర్తి పడుతున్న భర్తని నిలువరించడానికి వ్యూహాలు పన్నసాగింది నీలిమ. కానీ ఇవేమీ తెలియని నితిన్ మాత్రం బెడ్‌రూంలో కూర్చుని మధ్యాహ్నం భార్యని ఏ విధంగా ఒప్పించాలా అని తీవ్రంగా ఆలోచన చేస్తున్నాడు.

ఆరోజు ఆదివారం కావడంతో నితిన్‌కి ఆఫీస్ లేదు. అందుకే మధ్యాహ్నం భోజనం పూర్తిచేసి చెయ్యి కడుక్కున్న క్షణం నుంచే అతను నీలిమ దగ్గర గారాలుపోవడం ప్రారంభించాడు. తడి చెయ్యి తుడుచుకునే నెపంతో ఆమె పమిట కొంగు లాక్కుని, ఆ చేత్తోనే ఆమెని గాఢంగా వాటేసుకుని, నడుము ముడతల్ని చుంబిస్తూ, ''గిన్నెలు సర్దెయ్ బెడ్‌రూం కెళిపోదాం'' అన్నాడోసారి.


కంచాలు తీయడం కోసం అటు తిరిగిన నీలిమని వెనకనుంచి వాటేసుకుని, ఆమె మెడవంపులో ముఖాన్ని రుద్దుకుంటూ ''ఇవన్నీ తర్వాత సర్దుకోవచ్చుగానీ..పద మంచం మీదికి'' అన్నాడు మరోసారి.

''కొత్తావకాయతో అన్నం తిన్నందుకు పెదాలు మండుతున్నాయి. అర్జంటుగా తేనె కావాలి'' అంటూ భార్య పెదవుల్ని, తన పెదవులతో కలిపేసి, ఐదు నిమిషాలపాటు అక్కడే నానా హంగామా చేసేశాడు ఇంకోసారి!

అలా ప్రతిక్షణం ఆమెని ఏ పనీ చెయ్యనివ్వకుండా అడ్డుపడుతూ ఏదో విధంగా భార్యని బెడ్‌రూంలోకి తీసుకెళ్ళాలని శత విధాలా ప్రయత్నించాడతను. అతని ప్రయత్నానికి ముచ్చెమటలు పట్టేశాయామెకి. అదయినా క్షణంసేపే! ఆ తర్వాత ఆ అల్లరికి ఓ వైపు శరీరం హాయిగా మత్తులో మునిగి తేలిపోసాగింది. మరోవైపు మనసు చిత్తయిపో నారంభించింది. అయినా సరే..పగటిపూట 'ఆ పని' చెయ్యకూడదన్న పట్టు మాత్రం వదల్లేదామె.

ప్రయత్నించీ, ప్రయత్నించీ అతను విసిగిపోయాడే కానీ ఆమె మాత్రం తన పంతం సడలించలేదు. ఇక చిరాకొచ్చింది నితన్‌కి. ఆ విషయంలో ఆమెకింత పట్టుదల ఎందుకో అర్థం కాలేదతనికి. చివరికి తన ముచ్చటని కాదంటున్న భార్య మీద చెప్పలేనంత కోపం వచ్చేసింది.

అంతే! కాదూ కూడదంటున్న ఆమెని అలాగే వదిలేసి అక్కణ్ణుంచీ వెళ్ళిపోయాడు. ఆ సాయంత్రం కూడా భార్యని ఒంటరిగా ఇంట్లోనే వదిలేసి తను మాత్రం ఒక్కడే బయటికి వెళ్ళిపోయాడు. రాత్రి కూడా అదే తంతు. తెల్లచీరతో, తల్లో పూలతో, ఆశగా బెడ్‌రూంలో తన కోసం ఎదురు చూస్తున్న భార్యని అక్కడే ఉంచేసి తను వచ్చి సోఫాలో పడుకుని నిద్రపోయాడు.




విడివిడిగా పడుకోవడంలో గల బాధేమిటో మొట్టమొదటిసారిగా తెలిసొచ్చిందామెకి. భరించలేకపోయింది. ఆ రాత్రంతా ఆమె నిద్రలేకుండానే గడిపేసింది. ఏది ఏమైనా భర్తని బతిమలాడి తనే అతని దోవకి వెళ్ళాలన్న ఆలోచన మాత్రం ఆమెకి పొరపాటున కూడా కలగలేదు.

★ ★ ★

కాలగర్భంలో రోజులు కలిసిపోతు

న్నాయి. రెండు రోజుల పాటు..నితిన్ బెట్టు నీలిమని ఏమీ చెయ్యలేకపోయింది. కానీ మూడోరోజునుంచీ దాని ప్రభావం ఆమెని కదిలించడం ప్రారంభించింది. రాత్రి మంచం మీదకి చేరింది లగాయతూ తమ మధ్యకి గాలి కూడా చేరరాదన్నంతగా తనని పెనవేసుకుని పడుకునే అతను పక్కన లేకపోవడంతో, ఒంటరి పడక ఆమెకి దుర్భరమనిపించసాగింది.

తెల్లారి తను లేవబోతుంటే..''ఇంకాస్సేపు పడుకుందూ!'' అంటూ తనని లేవనివ్వకుండా నానా అల్లరీ చేసే భర్త హంగామా లేకపోవడంతో నీలిమలో ఒక రకమైన దిగులు మొదలైంది. పక్కమీంచి లేచింది లగాయతూ 'పేస్ట్' అంటూ, బ్రష్షంటూ, టవలంటూ, దువ్వెనంటూ తన వెంటబడో లేక తననే అతని వెంట ఉంచుకుంటూనో, తనని అనుక్షణం ఉక్కిరిబిక్కిరి చేసే భర్త బిగికౌగిళ్ళు లేకపోవడంతో బెంగ ప్రారంభమైంది. అల్లరి లేకపోగా అసలు తనతో మాట మాత్రమైనా పలకని అతని మౌనం ఆమెని చిత్రవధకి గురిచెయ్యసాగింది. ఇక తాను అతనికి దూరంగా ఉండలేనన్న విషయం స్పష్టమైంది.

ఆ రాత్రే నితిన్‌తో కాళ్ల బేరానికి వచ్చేసింది నీలిమ. ''ఐయాం సారీ నితిన్..'' అతని కాళ్ళదగ్గర కూర్చుంటూ మెల్లగా చెప్పింది.

ఆ మాటలు విని దిగ్గున లేచి కూర్చున్నాడు నితిన్. ''నిజమా!'' కళ్ళు బండి చక్రాల్లా చేసి ఆశ్చర్యంగా అడిగాడు.

ఈసారి ఆశ్చర్యపోవడం నీలిమ వంతయింది. తను సారీ చెప్పిన వెంటనే అతనలా మాట్లాడతాడని ఆమె ఊహించలేదు. తీరా అనుకోనిది జరిగేసరికి సంబరంగా అనిపించింది.

''ఊ..నిజంగా నిజం'' మంచం మీద అతనికి దగ్గరగా జరిగి కూర్చుంటూ అంది.

''ఛా! నేన్నమ్మలేను'' ఆమెకి దూరంగా జరుగుతూ అన్నాడతను.

''మిమ్మల్ని నమ్మించాలంటే నేనేం చెయ్యాలో చెప్పండి'' మళ్ళీ అతనికి దగ్గరగా జరుగుతూ అడిగింది.

''నిజంగా నేను చెప్పింది చేస్తావా?'' ఆమె మొహంలో మొహం పెట్టి అడిగాడు.

''చేస్తాను'' వెనకా ముందూ ఆలోచించకుండా చెప్పేసింది.

''అయితే, రేపు నేను ఆఫీస్‌కి శలవు పెట్టేస్తున్నాను. రేపొక్కరోజే కాదు..వరుసగా వారంపాటు లీవ్. ఈ వారంలోనూ పగటి పూట నేనేం చేసినా నువ్వు అడ్డుపడకూడదు. నేనేవడిగినా నువ్వు కాదనకూడదు. చేస్తావా?'' అడిగాడు.

గుండె గుభిల్లుమంది నీలిమకి. అతను మాట్లాడేసరికి తను సంబరపడిపోయిందే తప్ప, తీరా పట్టు సడలిస్తూ ఇంత పెద్ద షరతు పెడతాడనుకోలేదు. క్షణంపాటు ఏం చెయ్యాలో పాలు పోలేదామెకి.

''ఏవిటాలోచిస్తున్నావ్? ఎస్..ఆర్ నో, త్వరగా చెప్పేసెయ్'' ఆమె సంశయం చూసి తొందరపెట్టాడతను.

''కొంచెం ఆలోచించుకుని చెప్తాను'' అతికష్టం మీ్మద చెప్పిందా ముక్కని.

''రేపు తెల్లారేలోగా ఏ విషయం చెప్పు. నేను లీవ్ పెట్టుకోవాలిగా!'' చెప్పేసి మంచం మీద అటు తిరిగి పడుకున్నాడతను.

ఆలోచనలో పడిపోయింది నీలిమ.

★ ★ ★

''ఏమాలోచించావ్?'' ఉదయం ఆఫీస్‌కి వెళ్ళడానికి సిద్ధమౌతూ అడిగాడు నితిన్.

చెప్పడానికి సంశయించింది నీలిమ. అదయినా క్షణం సేపే. అంతలోనే ''మీరు శలవు పెట్టేయండి'' అంది ఓ నిశ్చయానికి వచ్చినదాన్లా!

ఎగిరి గంతేయాలనిపించింది నితిన్‌కి. అతికష్టం మీద దాన్ని కంట్రోల్ చేసుకున్నాడు. వెంటనే తన ఫ్రెండ్‌కి ఫోన్ చేసి లీవ్ సంగతి ఆఫీస్‌లో చెప్పమని చెప్పాడు. ఫోన్ క్రెడిల్ చేసి నీలిమ వైపు తిరిగాడు.''ఓసారి బెడ్‌రూంలోకి రా!'' చెప్పేసి అక్కణ్ణుంచీ వెళ్ళిపోయాడు. మారు మాట్లాడకుండా అతన్ని అనుసరించిందామె.

''అసలేమిటి నీ ఉద్దేశం? నిన్నంతా నా ప్రయత్నాలన్నీ అడ్డుకొట్టి కాదన్నావ్. ఇవాళ అవునంటున్నావ్. కారణం ఏమిటి?'' అడిగాడు.

నీలిమ మాట్లాడలేదు.

''నా కోపానికి భయపడ్డావా? లేక నేను విడాకులుగానీ ఇచ్చేస్తానని బెంగపడుతున్నావా?''

''ఆ రెండూ కాదు, మా బామ్మ మాటలు విని నష్టపోకూడదనుకుంటున్నాను'' ఠక్కున చెప్పిందామె.

ఆశ్చర్యపోయాడతను. ''అర్థమయ్యేలా చెప్పు'' అర్థించాడు.

''పట్టపగలు శృంగారం మంచిది కాదని చెప్పింది మా బామ్మ. అందుకు ఎన్నెన్నో ఉదాహరణలు చూపించింది. అవన్నీ విన్నాకా ఆవిడ చెప్పింది సహేతుకంగా ఉందనిపించడంతో నేనూ ఈ విషయానికి దూరంగా ఉండాలని నిశ్చయించుకున్నాను. అందుకే మిమ్మల్ని అనుక్షణం నిరోధించాను. కానీ... రాత్రంతా బాగా ఆలోచిస్తే అనిపించింది. అతికి పోతే ప్రతి విషయం ఆపదల వైపు దారి తీస్తుంది. కానీ మితంగా ఉన్నంతసేపు అనుభవించే ప్రతీదీ ఆనందాన్నిస్తుందని. అందుకే ఏవేవో అపోహల్తో ఆనందాన్ని దూరం చేసేబదులు, ఒక అవగాహనతో కొత్తకాపురంలోని ప్రతీ క్షణాన్నీ సద్వినియోగం చేసుకుని జీవితాన్ని ఆనందమయం చేసుకుంటే బావుంటుందని, బామ్మ హితబోధలు నమ్మి మిమ్మల్ని బాధించి నేను బాధపడేకంటే, దానికి తిలోదకాలిచ్చి ఇద్దరం సంతోషపడడం మేలనిపించింది. అంచేతనే మిమ్మల్ని శలవు పెట్టమన్నది..'' సిగ్గుసిగ్గుగా చెప్పింది.

వింటున్న నితిన్‌కి సంబరంగా అనిపించింది. అంతవరకూ అతనిలో ఆమెని తన ప్రవర్తనతో బాధ పెట్టి బలవంతంగా లొంగదీసుకుంటున్నానన్న గిల్టీఫీలింగ్ బాధించింది. కానీ ఇప్పుడు ఆమె ఇచ్చిన వివరణతో దాని స్థానే సంతోషం చోటు చేసుకుంది.''అమ్మదొంగా! నీ సహాయ నిరాకరణ వెనుక ఇంత కథుందా! ఏదేమైనా ఇంక నిన్నొదిలేది లేదు'' అంటూ వచ్చి సుడిగాలిలా ఆమెని చుట్టేసి ఉక్కిరిబిక్కిరి చేసేశాడతను.

హాయిగా అనిపించిందామెకి. నిన్నటి రోజుని తల్చుకుంటూంటే చాలా కోల్పోయిన భావం కలిగింది. 'నిజమే! కొత్తజంటకి ఆత్రం సహజం. పెద్దవాళ్ళకి ఆలోచన సహజం. కానీ వాళ్ళు అనుభవంతో ముందు చూపుతో చెప్పేవన్నీ పిల్లలు వినాలి. ఆ తర్వాత ఇద్దరూ పరస్పరం చర్చించుకోవాలి. ఓ అవగాహనకి రావాలి. ఆ తర్వాతే పెద్దవాళ్ళిచ్చిన సలహాల్లో వేటిని ఏ విధంగా ఎంతవరకూ ఆచరించాలన్న నిర్ణయానికి రావాలి. లేకపోతే కొన్ని ఆనందాల్ని నిష్కారణంగా కోల్పోతారు' అనిపించిందామెకి. పగటివేళ శృంగారంతో కొత్తకాపురం ఎంత రసమయంగా ఉంటుందో ఆలస్యంగానైనా తెలుకోగలిగినందుకు చాలా తృప్తిగా ఉందామెకి.

ఇద్దరి మధ్యా ఉన్న అపోహలూ అడ్డుతెరలూ తొలగిపోవడంతో, ఇద్దరి మనసుల్లోనూ ఉత్సాహం నిండుకుంది. ఉత్తేజంతో సరస సల్లాపాల్లో మునిగిపోయారు వాళ్ళు. ☆

